నేడు మండల సమావేశం

భీంపూర్, ఫిబ్రవరి14: తాంసి మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ సురుకుంటి మంజుల , ఎంపీడీవో మోహన్‌రెడ్డి తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు. అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో రావాలని, గైర్హాజరైతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టంచేశారు.

16న జైనథ్‌లో..

జైనథ్, ఫిబ్రవరి 14 : ఈ నెల 16న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీంద్రనాథ్ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ, జడ్పీటీసీ హాజరవుతున్నట్లు తెలిపారు. అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు.

పిప్పల్‌కోటిలో విషాదం

భీంపూర్, ఫిబ్రవరి14: భీంపూర్ మండలం పిప్పల్‌కోటికి చెందిన జటాల అశోక్(39) మంగళవారం నిర్మల్ హైవేపై రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలు బుధవారం పిప్పల్‌కోటిలో నిర్వహించారు. పేద కుటుంబానికి చెందిన అశోక్ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి .

బీమా చెక్కు అందజేత

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి14 : మండలంలోని గోకొండ గ్రామానికి చెందిన గేవండే రమ ప్రసవం సమయంలో కొన్ని నెలల క్రితం చనిపోవడంతో ఆమె పేరు మీద ఉన్న ప్రధాన మంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ రూ.2లక్షల చెక్కును నామిని భర్త గౌతమ్‌కు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రసాద్ వారి గ్రామానికి వెళ్లి బుధవారం అందజేశారు. మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బజార్‌హత్నూర్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ జగదీశ్, ఆర్థిక అక్షరాస్యత సంస్థ కౌన్సిలర్ ఫాతిమా రాజ్వి, మాజీ సర్పంచ్ రుక్మిణి, గ్రామస్తులున్నారు.

రిలే దీక్షలకు మద్దతు

ఎదులాపురం, ఫిబ్రవరి14: ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ రైల్వే లైన్ మంజూరు కోసం ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదుట చేపట్టిన రిలేదీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం వారికి పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడవి గణేశ్, బీ. దేవిదాస్ చారి, మహిళా సంఘం ప్రతినిధులు తులసి, మంజుల, తదితరులు మద్దతు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, జనిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బోథ్‌లో అక్షరాభ్యాసం చేయిస్తున్న వేదపండితుడు సంతోష్‌కుమార్‌శర్మ

నార్నూర్ : సరస్వతీ శిశుమందిర్ పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

ఇచ్చోడ(సిరికొండ) : సన్‌షైన్ పాఠశాలలో..

వైభవంగా వసంత పంచమి

- ఆలయాలు, విద్యా సంస్థల్లో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు
- చిన్నారులకు అక్షరాభ్యాసాలు

ఎదులాపురం, ఫిబ్రవరి14: జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం-1లో చిన్నారులు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఐసీడీఎస్ సీడీపీవో వనజ, సూపర్‌వైజర్ ఫర్హా, బాలింతాలు ఉన్నారు.

సరస్వతీ శిశు మందిర్‌లో..

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 14 : జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశు మందిర్‌లో సరస్వతీ దేవి, భరత మాత చిత్రపటాల వద్ద పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

బోథ్ మండలంలో..

బోథ్, ఫిబ్రవరి 14: మండలంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోథ్‌లోని నాగభూషణం ఉన్నత పాఠశాల, సొనాలలో పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. సరస్వతీ అమ్మవారికి పూజలు చేసి, పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, నోట్ బుక్స్, పెన్సిల్లు అందించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు సంతోష్‌కుమార్‌శర్మ, కరస్పాండెంట్ కిశోర్‌కుమార్, కృష్ణ చైతన్య, ఓరుగంటి ఇస్తారి, శుద్ధోధన్, హరీశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నార్నూర్ మండలంలో..

నార్నూర్, ఫిబ్రవరి14 : మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలల్లో బుధవారం వసంత పంచమి సందర్భంగా యజ్ఞం, హోమం, కుంకుమార్చన చేశారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 18 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దుర్గే మిళింద్, మాజీ జడ్పీటీసీ రూపావతిజ్ఞానోబా పుష్కర్, మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయ క్, పాఠశాల కార్యదర్శి రాథోడ్ ప్రకాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో..

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 14 : ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో వసంత పంచమిని పురస్కరించుకొని సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఇచ్చోడలోని సన్‌షైన్, గోల్డెన్, ప్రగతి పాఠశాలల్లో విద్యార్థులకు అక్షరాభ్యాసం ఉపాధ్యాయులు చేయించారు. కార్యక్రమంలో సన్‌షైన్ ఉపాధ్యాయులు రాకేశ్, విజయ్, గణేశ్, అనిల్ పాల్గొన్నారు.

బజార్ హత్నూర్ మండలంలో..

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి14 : మండల కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కమిటీ అధ్యక్షుడు నాగనాథ్, ప్రధానోపాధ్యాయుడు ఒర్ని వెంకటరమణతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వేదపండితులు ప్రవీణ్ మహరాజ్ ఆధ్వర్యంలో సరస్వతిదేవికి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి యజ్ఞం నిర్వహించి బాసర పుణ్యక్షేత్రం నుంచి తీసుకువచ్చిన ప్రత్యేక కుంకుమతో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుమల, మాజీ సర్పంచ్ లావణ్య, పాఠశాల హెచ్‌ఎం వర్ని రమణ, గ్రామస్తులు రాజన్న, వినిల్, కొత్త శంకర్, చట్ల ఉత్తం, జాంసింగ్, లక్కం శంకర్, ఉపాధ్యాయులు స్వప్న, అనసూయ, కమిటీ సభ్యులు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

భీంపూర్‌లో..

భీంపూర్, ఫిబ్రవరి14: భీంపూర్ మండలం కరంజి(టీ) అర్లి(టీ) రామాలయాలు, నిపాని, పిప్పల్‌కోటి వేంకటేశ్వరాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు ప్రసాద వితరణ చేశారు.

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి14 : మండలంలోని నాగోబా ఆలయ అవరణలో మెస్రం వంశీయుల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి మెస్రం షేకు ఆధ్వర్యంలో సరస్వతీ దేవి చిత్రపటానికి పూజలు చేసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో మెస్రం వంశీయుల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కార్యదర్శులు మెస్రం సోనేరావ్, మెస్రం దేవ్‌రావ్, నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారాం, ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ మెస్రం కోసేరావ్, ఆయా శాఖలకు చెందిన మెస్రం వంశీయులు నాగోరావ్, మానిక్‌రావ్, దేవ్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : నాగోబా ఆలయ ఆవరణలో అక్షరాభ్యాసం చేయిస్తున్న మెస్రం వంశీయులు

బజార్‌హత్నూర్ : చిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తున్న వేదపండితుడు

ఆదిలాబాద్ రూరల్ : అక్షరాలు దిద్దుతున్న చిన్నారి

ఎదులాపురం : సామూహిక అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారులు

మాతా శ్రీ భీమాబాయి జయంతి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి14 : మండలంలోని మిలిండ్‌నగర్‌లోని బుద్ధ విహార్‌లో మహామాయా ఉపాసిక సంఘం, ధమ్మచక్ర యూత్, త్రిరత్న బుద్ధవిహార్ కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ మాతా శ్రీ భీమాబాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు మాయాబాయి సోమోరే, ప్రభాబాయి, చిత్రరేఖ, మధుమాల, ఉషాబాయి, మయవతి, లతాబాయి, దుర్పతాబాయి, వాగ్మారే కామ్‌రాజ్, మస్కే రాజ్‌వర్ధన్, కమ్రుబా, లక్ష్మణ్, సునీల్‌కాంబ్లే, ఆనంద్‌రావ్, తదితరులున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

భూమి పూజ చేస్తున్న కంది శ్రీనివాస్ రెడ్డి

జైనథ్, ఫిబ్రవరి 14 : మండలంలోని కరంజి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద రూ.8 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లు పనులను జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతిరెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మాజీ ఎంపీపీ మంచికట్ల ఆశమ్మ, కరంజి మాజీ సర్పంచ్‌లు చిట్ల మల్లారెడ్డి, ఏనుగు రతన్ రెడ్డి, గూడ సర్పంచ్ ప్రభాకర్, నాయకులు జగదీశ్ రెడ్డి, రాంరెడ్డి, కరంజి గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలి

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 14: అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని మాలగూడలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని టీచర్‌కు సూచించారు. పౌష్టికాహార ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.

అమరులకు అశ్రునివాళి

మౌనం పాటిస్తున్న కార్యదర్శులు, నాయకులు

నార్నూర్, ఫిబ్రవరి14 : పుల్వామా దాడిలో అమరులైన వీర సైనికులకు నార్నూర్‌లో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, యువకుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు ముండే రమేశ్, వినోద్, అసిస్టెంట్లు శ్రీధర్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శులు అనురాగ్, శ్రీనివాస్, రాజు, రాజన్న, లకన్, శంకర్, యువకులు ఉన్నారు.

16న నుంచి చాంద దర్గా ఉత్సవాలు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 14 : చాంద రాజన్ షా వలీ దర్గా ఉర్స్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అష్రఫ్ తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16న షాహీ సందల్‌తో ఉత్సవాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ నెల 18న దర్గా ఆవరణలో మహిఫీలే సమ కవ్వాలి కార్యక్రమం, 20న ఉర్స్, కవ్వాలి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాలెంటైన్స్ డేకు నిరసనగా కౌవ్ హగ్ డే..

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 14 : దేశ యువత పాశ్చాత్య సంస్కృతిని విడనాడాలని గోసేవా సమితి అధ్యక్షుడు గణేశ్ వర్మ పేర్కొన్నారు. బుధవారం ఈ నెల 14న వాలెంటైన్స్ డేను నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో కౌ హగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్‌లోని గోపాలకృష్ణ మఠం గోశాలలో ఆవులను కౌగిలించుకుంటూ వాలెంటైన్స్ డేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోవులను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

గోవులకు పూజలు..

ఎదులాపురం, ఫిబ్రవరి14: పాశ్చత్య సంస్కృతిని కాకుండా హైందవ సంస్కృతిని యువత అలవర్చుకోవాలని గోమాత సేవ సమితి అధ్యక్షుడు గణేశ్ అన్నారు. బుధవారం ఫిబ్రవరి 14 ప్రేమికుల రోజు కాకుండా గోవును కౌగిలించుకునే రోజుగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. వినాయక్ చౌక్‌లో గోశాలలో గోవులకు గడ్డి పెట్టి, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి రంజాల్కర్ రాహుల్, నాయకులు హన్మాజీవార్ రమకృష్ణ, హేమంత్, గోపి, నవీన్ రెడ్డి, గజేందర్, గణేశ్, కన్నయ్య తదితరులు ఉన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన జిల్లా విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఆర్ కళాశాల యాజమాన్యం

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 14 : ఇటీవలే విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్ఆర్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాణించారు. ఇందులో సాయి సిద్ధార్థ 94.73, వెంకట శ్రీకర్ 91.20, మాధవ్ 90.48, రాంబాబు 90.23, తనిష్క 85.86, జయరుద్ర 79.11, నల్ల శ్రీజ 78.34, సుక్‌బీర్ కౌర్ 74.23 శాతం ఫలితాలు సాధించారు. వీరిని జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ బ్రహ్మం అరవింద్, జైపాల్ రెడ్డి అభినందించారు.

డీసీఆర్బీ డీఎస్పీగా కే సురేందర్ రెడ్డి

ఎదులాపురం, ఫిబ్రవరి14: ఆదిలాబాద్ డీసీఆర్బీ డీఎస్పీగా కే సురేందర్ రెడ్డి బదిలీపై రానున్నారు. ఈ మేరకు రాష్ట్రావ్యాప్తంగా సాధారణ బదిలీలో భాగంగానే సిద్దిపేట్ ఏసీపీగా పనిచేస్తున్న కే సురేందర్‌రెడ్డిని ఆదిలాబాద్ డీసీఆర్బీ డీఎస్పీగా బదిలీ చేస్తున్న ఉత్తర్వులు జారీ చేశారు. ఇది వరకు ఇక్కడ పనిచేస్తున్న డీసీఆర్బీ డీఎస్పీ సీహెచ్ .శ్రీనివాస్‌జీని కరీంనగర్ జిల్లాకు బదిలీ చేశారు.

మున్సిపల్ కమిషనర్ శైలజ బదిలీ

శైలజను సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 14 : ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏ శైలజను రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్‌ఎంసీకి బదిలీ చేసింది. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని మున్సిపల్ నూతన కార్యాలయంలో కమిషనర్‌కు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ కమిషనర్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది సైతం కమిషనర్‌ను శాలువాతో సన్మానించారు.

జైనథ్ ఎంపీడీవోగా రవీంద్రనాథ్

జైనథ్, ఫిబ్రవరి 14 : మండల ఎంపీడీవో బుధవారం రవీంద్రనాథ్ బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వచ్చిన ఎంపీడీవోని మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి దిలీప్, సూపరింటెండెంట్ ముత్యంరావ్, ఏపీవో వెంకట రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్నూర్ ఎంపీడీవోకు సన్మానం

ఉట్నూర్, పిబ్రవరి14 : ఉట్నూర్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన మురళీధర్ శర్మను బుధవారం ఆయన కార్యాలయంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలాజీ, ఈజీఎస్ ఏపీవో రజినికాంత్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సిబ్బంది ఉన్నారు.

బజార్‌హత్నూర్‌లో..

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి14 : బజార్‌హత్నూర్ మండలం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన కే శ్రీనివాస్‌ను బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సునీల్‌రెడ్డి, లుక్‌మాన్, ఏపీవో శ్రీనివాస్, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలో ప్రతిభ

నార్నూర్, ఫిబ్రవరి14: రాజస్థాన్‌లోని చిత్తోర్‌ఘర్‌లో నిర్వహించిన జాతీ య స్థాయి హ్యాండ్ బాల్ క్రీడా పోటీల్లో స్వప్న, సుశాంత్ ప్రతిభ చూపారు. వారిని బుధవారం మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల కళాశాల,పాఠశాలలో ప్రిన్సిపాల్ ఉపేందర్, పీటీ అనుష, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 14 : ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని డైట్ కళాశాలలో ఈ నెల 13న ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్టీఏ) నిర్వహించిన స్పెషల్ విజార్డ్ కాంపిటీషన్స్‌లో సిరికొండ మండలానికి చెందిన రాయిగూడ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి జీ అవిశ్‌కుమార్ జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అవిశ్‌కుమార్, గైడ్ టీచర్ ముగ శ్రీనివాస్‌ను ప్రధానోపాధ్యాయుడు వెడ్మ విజయ్ ప్రకాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి స్పెషల్ విజార్డ్‌లో పాల్గొంటారని తెలిపారు.

ఆదానీపై ఉన్న ప్రేమ..రైతులపై లేదు..?

ఎదులాపురం, ఫిబ్రవరి14: ఆదాని, అంబానీలపై మోదీకి ఉన్న ప్రేమ రైతులపై ఎందుకు లేదని సీపీఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు జగన్‌సింగ్ ప్రశ్నించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఢిల్లీ రైతాంగ పోరాటంపై మోదీ నిరంకుశ అణచివేతను ఖండించాలన్నారు. హర్యానా, ఢిల్లీ రైతుల పంటలకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 16న నిర్వహించే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో కే సురేశ్, టేకంఅయ్యోపటేల్ ఉన్నారు.

ఈజీఎస్ సామాజిక తనిఖీ గ్రామసభలు

జైనథ్, ఫిబ్రవరి 14 : మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు నిర్వహణాపై అన్ని గ్రామాల్లో సామాజిక తనిఖీ బృంద గ్రామసభలు బుధవారం ప్రారంభమైనట్లు ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో వెంకట రమణ తెలిపారు. మండలంలోని 42 గ్రామపంచాయతీ పరిధిలో 3 బీఆర్పీలు ఎన్ఆర్పీల మధ్య ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు చేసిన పనులపై దర్యాప్తు ఉంటుందన్నారు. ఈనెల 20న జైనథ్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జాతీయ ఉపాధి హామీ పథకంపై 14వ సామాజిక తనిఖీ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్

బంజారాల ఆరాధ్యదైవం.. సంత్ సేవాలాల్ మహారాజ్

- జాతి పునరుజ్జీవనానికి కృషి చేసిన మహనీయుడు
- బ్రిటిష్ ఆరాచకాలపై పోరాటం
- నేడు జయంతి
- 20న అధికారికంగా వేడుకలు

ఇచ్చోడ(సిరికొండ),ఫిబ్రవరి 14: బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ లంబాడాల ఆలోచనల్లో వారి జీవన విధానంలో పలు మార్పులు తీసుకువచ్చారు. మేరామాయాడి (భవానీ) సేవకుడిగా ఆమెకు షరతులు విధించి సాధించుకున్న మహాభక్తుడు. ఆయన జీవితంలో మేరామాయాడి సేవతో పాటు బంజారా జాతి ఉన్నతి కోసం కృషి చేశారు. బ్రిటిష్ వారు బంజారాలపై చేస్తున్న హింసను ఎదిరించి పోరాడి ...జాతి పునరుజ్జీవనానికి కంకణం కట్టుకున్నాడు. అందుకుగాను ఫిబ్రవరి(నేడు) 15న ఆయన జయంతి కాగా సేవాలాల్ మహరాజ్ జయంతిని ఈనెల 20న జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహించేందుకు ఆధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జన్మించి...

ఆంధ్రప్రదేశ్ అనంతరపురం జిల్లా గుత్తిలోని రాంజీ నాయక్ తండాకు చెందిన రాంజీనాయక్ ముగ్గురు కుమారుల్లో ఒకరు భీమా నాయక్ ఆయన భార్య ధర్మిబాయి. వీరికి సంతానం మాత్రం కలగలేదు. బంజారాల ఆరాధ్యదైవాలైన పాతి భవానీలో(తొళ్లా, మత్రాల్, హింగళ, ద్వాళంగర్, కంకాళి, దండి, సిత్లా) ఒకరు ధర్మిబాయి కలలో కనిపించి మీకు సంతాన ప్రాప్తి కలగజేస్తాను. పుట్టిన మొదటి బిడ్డకు 12 సంవత్సరాలు వయస్సు వచ్చిన తర్వాత అతడిని భగవత్(సేవకుడిగా) నియమించాలని చెప్పింది. అందుకు భీమానాయక్ దంపతులు సంతోషించినప్పటికీ మొదటి సంతానాన్ని భగవత్‌గా చేయాల్సి వచ్చిందుకు బాధపడ్డారు. వీరికి 1739 ఫిబ్రవరి 15న సేవాలాల్ మహరాజ్ జన్మించారు. అనంతరం వారికి హప, బద్దు, బాణ అనే సంతానం కలిగారు.

ధర్మసాగర్‌లో జయంతి నిర్వహిస్తున్న బంజారాలు (ఫైల్)

పుట్టుకతోనే జ్ఞాని..సేవాలాల్

అమ్మవారి అనుగ్రహంతో పుట్టిన సేవాలాల్ మహరాజ్ పుట్టుకతోను మహాజ్ఞాని చిన్న తనంతోనే సకల విద్యను ప్రదర్శించే వాడు, పశువులను కాసేవాడు. ఉదయాన్నే లేచి సమీపంలోని కాశోకూండ్ (నల్లకుంట)తో స్నానమాచిరించి సూర్యనమస్కారాలు చేసి తన దినచర్యను ప్రారంభించే వాడు ఎవరికీ కష్టం వచ్చినా సమస్యలను పరిష్కరించే వారు. ఒక రోజు మేరామాయాడి కలలో దర్శనమిచ్చి అతడిని ప్రతిఘటించిన గోర్ బంజారాలను బ్రిటిష్ వారు విప్లవకారుగా,సంఘం విద్రోహులుగా ముద్ర వేశారు.వారికి బందించి మతమార్పిడి చేశారు. ఆ పరిస్థితుల్లో జాతిని కాపాడుకోవడానికి ...సేవాలాల్ కంకణం కట్టుకున్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసినట్లు చారిత్రాత్మక ఆధారాలు చెబుతున్నాయి.సేవాలాల్ తన చివరిదశలో యత్మాల్ జిల్లా డిగ్రాస్ తాలుకాలోని రూయా అనే తండాలో నివపించారు. 1806 ఏప్రిల్ 14 మహారాష్ట్రలోని నేటి అకొలా జిల్లాకు డిగ్రస్ నుంచి 4 కిలో మీటర్లు దూరంలో పాహర గ్రామంలో మృతి చెందారు. పాహర ప్రాం తాన్ని 1870 పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దారు. ఆయన జయంతి సందర్భంగా సేవాగఢ్ నిర్వహించారు.

ఆదిలాబాద్ రామ్‌లీలా మైదానంలో ఏర్పాట్లు..

ప్రభుత్వం తరపున ఈ నెల 20న సేవాలాల్ 285 జయంతి ఏర్పాట్లు ప్రారంభిస్తున్నట్లు సురేశ్ రాథోడ్ నాయక్, జిల్లా సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తెలిపారు. జయంతి నిర్వహణకు ఉమ్మడి జిల్లాకు రూ.10లక్షలు నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందిని అధికారులు తెలిపారు. అధికారులతో పాటు గిరిజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు కలిసి కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.

జయంతి వేడుకలకు కేసీఆర్‌సర్కారు ప్రాధాన్యం

ఉమ్మడి రాష్ట్రంలో కేవల